



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
మార్చి 4, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# బీజేపీ, పీఆర్‌టీయూకు చెరొకటి

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల ఫలితాల వెల్లడి**

**టీచర్స్‌ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య (బీజేపీ).. పీఆర్‌టీయూ అభ్యర్థి గెలుపు**

**కొనసాగుతున్న కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఓట్ల వడబోత**

**మంగళవారం మధ్యాహ్నం కౌంటింగ్ మొదలయ్యే అవకాశం**

**చిన్న పొరపాట్లు, కామెంట్లతో ఓట్లపై అనర్హత వేటు**

**50 వేల ఓట్లు చెల్లలేదని ప్రచారం.. ఖండించిన ఈసీ**



కరీంనగర్/నల్లగొండ: రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో ఒకటి బీజేపీ కైవసం చేసుకోగా, మరొకటి పీఆర్‌టీయూ సొంతం చేసుకుంది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలవగా, వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి రెండో ప్రాధాన్యత ఓట్లతో విజయం సాధించారు. కరీంనగర్-మెదక్- నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల వడబోత కార్యక్రమం సోమవారం సాయంత్రం మొదలుకాగా, ఇంకా కొనసాగుతూనే ఉంది. ఓట్ల వడబోత పూర్తయ్యాక, కట్టలు కట్టి, మంగళవారం మధ్యాహ్నం తర్వాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 19 మంది అభ్యర్థులు పోటీ చేశారు. సమీప ప్రత్యర్థి అయిన సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిపై 5,521 ఓట్ల మెజారిటీతో శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించారు. శ్రీపాల్‌రెడ్డికి 13,969 ఓట్లు రాగా, నర్సిరెడ్డికి 8,848 ఓట్లు వచ్చాయి. శ్రీపాల్‌రెడ్డి గెలిచినట్టుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం రాత్రి ప్రకటించారు. పీఆర్‌టీయూ-టీఎస్ బలపరిచిన అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి మొదటి నుంచీ ఆధిక్యంలోనే కొనసాగారు. నల్లగొండలోని ఆర్జాలబావిలో ఉన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాముల్లోని స్ట్రాంగ్ రూమ్‌లో కౌంటింగ్ నిర్వహించారు. ఉదయం 7 గంటలకు స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి బ్యాలెట్ బాక్సులను తీసుకొచ్చి కౌంటింగ్ హాలులో 25 టేబుళ్లపై మొదట కట్టలు కట్టే ప్రక్రియ చేపట్టి 11 గంటల వరకు పూర్తి చేశారు. అనంతరం కౌంటింగ్ ప్రారంభించారు. సాయంత్రం 3 గంటల వరకు మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యింది. మొదటి ప్రాధాన్యతలో శ్రీపాల్‌రెడ్డి అత్యధికంగా ఓట్లు సాధించారు. ఆయనకు 6,035 ఓట్లు లభించగా, ద్వితీయస్థానంలో 4,820 ఓట్లతో

(మిగతా 2వ పేజీలో)

## ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో గాదె శ్రీనివాసులు గెలుపు

**ముగిసిన ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు**

**రెండో ప్రాధాన్యత ఓట్లతో మ్యాజిక్ ఫిగర్ సాధించిన శ్రీనివాసులు నాయుడు**

**తాము రఘువర్మ, శ్రీనివాసులునాయుడు ఇద్దరికీ మద్ధతిచ్చామన్న అచ్చెన్నాయుడు**



ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానం ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగిసింది. పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మ ఓటమిపాలయ్యారు. గాదె శ్రీనివాసులు నాయుడు కౌంటింగ్ తొలి రౌండ్ నుంచి ముందంజలో ఉన్నారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానం నుంచి 10 మంది పోటీ చేయగా, ఎలిమినేషన్ లో 8 మంది పోటీ నుంచి నిష్క్రమించారు. చివరికి శ్రీనివాసులు నాయుడు, రఘువర్మ మిగలగా... రెండో ప్రాధాన్యత ఓట్ల సాయంతో శ్రీనివాసులు నాయుడు మ్యాజిక్ ఫిగర్ (10,068) సాధించి విజయం అందుకున్నారు. కాగా, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాముసీఎం చంద్రబాబు సూచన మేరకు నడుచుకున్నామని... తొలి ప్రాధాన్యత ఓటు రఘువర్మకు, రెండో ప్రాధాన్యత ఓటు శ్రీనివాసులు నాయుడుకు వేయాలని చంద్రబాబు సూచించారని వివరించారు. టీడీపీ రఘువర్మ, శ్రీనివాసులు నాయుడు ఇద్దరినీ బలపరిచిందని స్పష్టం చేశారు. కానీ వైసీపీ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ ముసుగులో పోటీ పెట్టిందని విమర్శించారు. అటు పట్టభద్రుల ఎన్నికల్లో పీడీఎఫ్ ముసుగులో నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు.



## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది

### కేంద్రమంత్రితో భేటీ అనంతరం రేవంత్

**కేంద్రమంత్రితో పలు అంశాలను చర్చించామన్న ముఖ్యమంత్రి**

**ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పిన రేవంత్**

**బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వలేదన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి**

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కేంద్రమంత్రితో పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. కృష్ణా బేసిన్ నుండి ఏపీ ఎక్కువ నీటిని తీసుకుంటోందని ఆరోపించారు. ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై కూడా అభ్యంతరం తెలిపామని వెల్లడించారు. ఈ విషయంలో జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణకు

(మిగతా 2వ పేజీలో)

## సచివాలయం నుంచి ఇంటికి వెళుతుంటే చిట్ ఫండ్ బాధితులు వచ్చారు: సీఎం చంద్రబాబు

**సోషల్ మీడియాలో చంద్రబాబు ఆసక్తికర పోస్టు**

**సాయి సాధన చిట్ ఫండ్ కంపెనీ మోసం చేసిందంటూ ట్వీట్**

**బాధితులంతా నరసరావుపేటకు చెందిన వారని వెల్లడి**





## తెలంగాణ ముఖ్యమంత్రి మార్పు ఖాయం: ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**తెలంగాణలో కాంగ్రెస్ ఇంచార్జి మారారన్న మహేశ్వర్‌రెడ్డి**

**ఇక మారేది ముఖ్యమంత్రేనని వ్యాఖ్య**

**డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని జోస్యం**

## రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేందుకు కొత్త జంటలు త్వరగా ఆ పని చేయాలి.. సీఎం స్టాలిన్ కీలక వ్యాఖ్యలు!

**లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజనకు సంబంధించి సీఎం స్టాలిన్ కీలక వ్యాఖ్యలు**

**కొత్త జంటలు త్వరగా పిల్లలను కనాలని ముఖ్యమంత్రి పిలుపు**

**డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేందుకు ఇదొక్కటే మార్గమన్న సీఎం**



# ఘనంగా యూరో కిడ్స్ ప్రీ స్కూల్ వార్షికోత్సవం





వార్త మిర్రర్, హైదరాబాద్ తుర్కయంజాల్ కు చెందిన యూరో కిడ్స్ ప్రీ స్కూల్ వార్షికోత్సవం చిన్నారుల ఆటపాటలు మధ్య కోలాహలంగా జరిగింది. గ్లిట్జ్ పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమం ఆహుతులను మంత్రముగ్ధుల్ని చేసింది. యూరో కిడ్స్ ప్రీ స్కూల్ డైరెక్టర్ కొండ నితీష్ చంద్ర స్వాగత ఉపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఆ తరువాత విద్యార్థులు వేదికపై వచ్చి , పాటలను పాడి, నృత్యాలను చేశారు. చిన్నారులను నృత్యాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు వారం రోజులుగా శ్రమించి చేసిన రిహార్సల్ కు ఫలితం వేదికపై కనిపించింది.











# విద్యార్థులు పరీక్షలను జయించడం ఎలా?

## 5 అంశాలపైన దృష్టి పెట్టాలన్న- స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్‌గౌడ్



**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)**

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తుండటంతో విద్యార్థులకు ఒక సైనికుడికి ఆయుధం ఎంత అవసరమో.. ప్రతి విద్యార్థికి పరీక్షల కొరకు అభ్యాసన అనేది అంతే అవసరం అన్నారు. అభ్యసన ద్వారానే ఆయుధం అనే జ్ఞానం, శక్తిని సంపాదిస్తారు. అభ్యసన ద్వారానే మానసిక దృఢత్వం ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు తద్వారానే విజయం సునాయసమవుతుందన్నారు.

### విద్యార్థులు పరీక్షలను జయించడం ఎలా.!

విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలంటే ప్రస్తుతం ఉన్న సమయంలో ఈ అయిదు అంశాలపైన దృష్టి పెట్టాలి. విజయానికివే అయిదు మెట్లు. ఈ అయిదడుగులు దాటితే విజయం ప్రతి ఒక్కరి సొంతమవుతుంది వంద శాతం ఫలితాలు సాధ్యం.

**పట్టు వదలని విక్రమార్కుడిలా
తన ముందున్న లక్ష్యంతో ముందుకు సాగాలి.!**

### పట్టుదల, లక్ష్యం అవసరం

ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొవాలి అందుకు తగ్గట్టుగానే తన ఆలోచన, తన ప్రతిభ ఉండాలి. చదివింది చదవాల్సింది మాత్రమే గుర్తుకు రావాలి. అర్థం కాని అంశాలను గురువులతో లేదా తన తోటి మిత్రులతో అడిగి తెలుసుకొని అర్థమయ్యేంత వరకు పట్టు వదలని విక్రమార్కుడిలా తన ముందున్న లక్ష్యంతో ముందుకు సాగాలి రేపు ఏమవుతుందో అనే ఆలోచన ఆందోళనలను పెంచుతుంది

### ఆలోచనలు నియంత్రణలో ఉంచాలి

విద్యార్థులు గతంలోని సంఘటనలను, బాధలను గురించి ఆలోచిస్తూ కూర్చుంటే మరింత ఒత్తిడి పెరిగి చదువు నెత్తిన ఎక్కదు. అలాగే భవిష్యత్ గురించి గుర్తు చేసుకుంటే రేపు ఏమౌతదో అనే ఆలోచన ఆందోళనలను పెంచుతుంది. ఇలా గతం ఒత్తిడిని, భవిష్యత్ ఆందోళనలను మిగుల్చుతుంది. పైగా కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు, కళాశాలలో జరిగిన సంఘటనలు, స్నేహం, ప్రేమ లాంటి అంశాలు అవరోధాలుగా మారి పరీక్షల సన్నద్ధతకు అడ్డుపడతాయి. కాబట్టి తమకు తాము నియంత్రించుకుని ప్రతి విద్యార్థి తమ ఆలోచనలను వర్తమానంలో ఉంచడానికి ప్రయత్నం చేయాలి. సబ్జెక్టు ఆలోచన తప్పితే వేరేదేం ఉండకూడదు.

### సమయాన్ని సద్వినియోగం చేయాలి!

ఈ సమయంలో విద్యార్థులకి అత్యంత విలువైనది సమయం. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని పాఠ్యంశాలను ప్రణాళిక ప్రకారంగా తయారు చేసుకొని చదువే లక్ష్యంగా పూర్తి సమయాన్ని కేటాయించుకోవాలి. రాత్రి త్వరగా నిద్రపోయి ఉదయం సూర్యోదయానికి గంట ముందు లేచి చదవడం ఉత్తమం. ఆ సమయంలోనే జ్ఞానేంద్రియాలన్నీ మన ఆధీనంలో ఉంటాయి.

### అభ్యసన, ఆత్మవిశ్వాసం విద్యార్థులకు ఆయుధం.!
### అభ్యసనా, ఆత్మవిశ్వాసం ముఖ్య ఆయుధం

విద్యార్థుల అభ్యసన ఎంత బలంగా ఉంటే అంత ఎక్కువ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. పాస్ మార్కుల కోసం అర్థం కాని కొత్త అంశాల జోలికి వెళ్ళకుండా ఇన్ని రోజులు చదివిన ముఖ్యమైన అంశాలు విషయాలనే పరీక్షల వరకు నిరంతర అభ్యసన కొనసాగించాలి. విద్యార్థులు చదివిందే చదివి అభ్యసించినట్లైతే ఎంతటి కఠినమైన పాఠ్యాంశమైనా సరే మెదడులో నాటుకుపోతుంది. ఈ అభ్యసన వలన ఆత్మవిశ్వాసం అమాంతం పెరిగి పరీక్ష రాసే సమయంలో ఎలాంటి ఒత్తిడి ఉండదు.

### సెల్ ఫోన్ కు దూరంగా ఉంటే... విజయం మీ సొంతమే..!

సెల్‌ఫోన్‌తో దూరం ఉంటే .. నేటి కాలంలో అవసరానికి మించి వాడుతున్న పరికరం మొబైల్ ఫోన్. ముఖ్యంగా విద్యార్థులకు సెల్‌ఫోన్ లేనిదే దినం గడవడం లేదు. ఇది సమ యాన్ని వృధా చేయడమే కాకుండా, చదువుపై ఏకాగ్రత లేకుండా చేస్తుంది. మెదడుపై, కంటి చూపుపై ప్రభావాన్ని చూపిస్తుంది. ప్రస్తుతం పరీక్షల వరకు పక్కన పెట్టకపోతే సంవత్సరం మొత్తం కష్టపడ్డది వృధానే అవుతుంది. విద్యార్థులపై అయిదు అంశాలను పాటించినట్లైతే తప్పకుండా పరీక్షలను సునాయసంగా జయించవచ్చు. వీటి వలన మానసిక ఆందోళన దూరమై బలమైన పాజిటివ్ ఆలోచనలు పెరిగి, మరింత చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే తపన పెరుగుతుంది. వంద శాతం ఫలితాలతో విజయం సొంతమవుతుంది. కనుక విద్యార్థులే కాకుండా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు కూడా ఈ విషయాలపై దృష్టి పెట్టేలా చూడాలి అన్నారు..

**స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, విద్యావేత్త, రాపర్తి సురేష్ గౌడ్**



# మున్సిపల్ లో పని చేస్తున్న శానిటేషన్ మలేరియా సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్ 03:మున్సిపల్లో పని చేస్తున్న శానిటేషన్,మలేరియా సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ కాప్రా సమితి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఎస్. బోస్ మాట్లాడుతూ శానిటేషన్,మలేరియా కార్మికుల జీతాలు ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా పెరగటంలేదన్నారు.సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని గౌరవ రాష్ట్ర న్యాయస్థానం హైకోర్టు,తీర్పును కూడ అమలు చేయటం లేదని ధ్వజమెత్తారు.కార్మికులు పనిచేసే సందర్భంలో వారికి కావలసిన రక్షణ పరికరాలు సేఫ్టీ కిట్స్ ను సైతం ఇవ్వడం లేదన్నారు.మలేరియా కార్మికులకు చెరువులో వున్న గుర్రపు డెక్క ఆకును తొలగించే పనిని మ్యానివల్ చేయించటం ద్వారా కార్వాన్ ప్రాంతంలో ఇద్దరు కార్మికులు మరణించారని కాప్రా సర్కిల్లో కూడా అదే విధంగా పనిచేయించే పద్ధతిని స్వస్తి పలకాలని వారు డిమాండ్ చేశారు.చెరువులో ఉన్న గుర్రపు డెక్కను తొలగించే కార్యక్రమానికి అదునాతన యంత్రాలను ఉపయోగించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. మున్సిపల్ సిబ్బంది మూడు పర్యాయములు హాజరు తీసుకోవటం వల్ల కార్మికుల ఇబ్బందితో పాటు పనికి కూడా అంతరాయం కలుగుతుందని,పాత పద్ధతి ప్రకారం రెండు పర్యాయములు ఉదయము,పని ముగింపు సమయంలో హాజరు తీసుకోవాలని వారు కోరారు.వేసవిలో ఎండలు పెరుగుతున్న సందర్భంగా కార్మికులకు పని సమయాలను మార్పు చేయాలని పండగ సెలవులు ఇవ్వాలని అలాగే చనిపోయిన వాళ్ళ డ్యూటీలు వాళ్ళు హెల్త్ బాగాలేని వాళ్ళ




డ్యూటీలు వాళ్లకు సంబంధించిన కుటుంబ సభ్యుల గాని వాళ్ళ గాని బంధువుల గాని ఇవ్వాలని అందులో హెల్త్ కు సంబంధించిన హెల్త్ కిట్టు సబ్బులు నూనెలు మాస్కులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో శానిటేషన్ విభాగం అధ్యక్షుడు శంకర్ రావు,శానిటేషన్ విభాగం ప్రధాన కార్యదర్శి మిరియాల సాయిలు,మలేరియా విభాగం ప్రధాన కార్యదర్శి బి.సాలయ్య,జాన్,శివయ్య, నర్సింహా, శివశంకర్, ఎల్లయ్య, పోచయ్య, రాజు,రాములు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే -ఐజేయూ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

## జిల్లా వ్యాప్తంగా జోరుగా సభ్యత్వ నమోదు.

శేరిలింగంపల్లిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : త్వరలో జరిగే టీయూడబ్ల్యూజే –ఐజేయూ రంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం నాడు శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెల ఒకటో తేదీ నుండి 3 వ తేదీ వరకు జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు చేపట్టినట్లు,మంచి స్పందన లభించిందన్నారు.త్వరలో జిల్లా మహాసభలు నిర్వహించాలని ఇటీవలే జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించచనున్నట్లు,అందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గములో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సీనియర్ జర్నలిస్టుల జాబితాను సిద్ధం చేసి ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా నూతనంగా యూనియన్ లో చేరిన వివిధ మీడియా సంస్థలకు చెందిన విజయ్,భూమేష్,షకీల్,శశి,ప్రవీణ్,షఫీ,శ్రీనివాస్,ఖాజా తదితరులకు శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా సభ్యత్వాన్ని అందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్



పాషా,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శి దూపం ప్రసాద్,క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ మాధవ రెడ్డి ప్రెస్ క్లబ్ ,వైస్ ప్రెసిడెంట్లు ప్రణయ్ ముదిరాజ్,శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యాసీన్, కోశాధికారి వరుణ్,కార్యదర్శి నరేష్,నాగరత్నం,ప్రవీణ్ కార్యవర్గ సభ్యులు శంకర్,నర్సిహ్మా,షర్ఫ్యుద్దీన్ మహేందర్,బస్వకుమార్ ప్రభాకర్ రెడ్డి,టిల్లు,సీనియర్ జర్నలిస్ట్ నగేష్,తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ , ఎంపీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం

**– ఈ నెల 15 న భువనగిరి లో జరిగే మహాప్రదర్శన కు విచేస్తున్న ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ పర్యటన ను విజయవంతం చేయాలి**

**– ఎస్సీ వర్గీకరణ శాస్త్రియంగా చేయాలి**

**మాదిగల కు కమిషన్ నివేదిక ప్రకారం 11% కేటాయించాలి**

**– మంత్రి వర్గ విస్తరణ లో మాదిగలకు 2 పదవులు కేటాయించాలి**

ఈ నెల 4 నుండి 10 వరకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో డప్పు బృందాలతో ప్రదర్శన లు చేపట్టాలి భువనగిరి, మార్చి 03,(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్ ):యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ శ్రాస్త్రీయ బద్దంగా అమలు చేయాలని మా అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎంపీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో మాదిగల జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన 11శాతం అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఈ నెల 4 నుండి 10వరకు మండల, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో డప్పు బృందాలతో వివిధ రూపాలతో ప్రదర్శనలు చేయాలి అని పిలుపునిస్తూ మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులను కేటాయించాలి అని డిమాండ్ చేయడం జరిగింది.ఎస్సీ వర్గీకరణను అశాస్త్రీయంగా చేసి మాదిగలను మోసం చేయాలని చూస్తున్న కొంత మంది వర్గీకరణ వ్యతిరేక శక్తులకు గుణపాఠం చెప్పడానికి ఈ నెల 15న



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే మహా ప్రదర్శనకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొంటారు కావున అన్ని మండల, గ్రామాల నుంచి మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలి అని పిలుపు నివ్వడం జరిగింది.ఎంఎస్పీ జిల్లా నాయకులు గోసంగి పరమేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ,జిల్లా నాయకులు భూడిద జానీ మాదిగ,జిల్లా నాయకులు దుబ్బ దానయ్య మాదిగ,సీనియర్ నాయకులు గట్టు శ్రీనివాస్ మాదిగ,బొట్ల దేవదాస్ మాదిగ, భూడిద సురేందర్ మాదిగ,ఆడేపు శ్రీనివాస్ మాదిగ,గట్టు రాములు మాదిగ,పందుల భిక్షపతిమాదిగ,కోళ్ల జహంగీర్ మాదిగ,ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ, గోపి నాగరాజు మాదిగ,వద్దిగళ్ల రాజు మాదిగ,గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ లతో పాటు ఎమ్మార్పిఎస్, ఎంఎస్పీ వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎఐటీయుసి పోరాట ఫలితంగా పెరిగిన ఆసుపత్రి కార్మికుల వేతనాలు........ యూనియన్ కార్మికుల హర్షం

మిర్యాలగూడ, మార్చి 3:–( వార్త మిర్రర్) మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో కాంట్రాక్ట్, ఎ కార్మిక నాయకత్వం మధ్య జరిగిన చర్చలో భాగంగా హాస్పిటల్ సానిటిగేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ వేతనాలు పెంచుటకు కాంట్రాక్టు ఒప్పుకున్నారు, ఇందుకు కృషి చేసిన (హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎండి. సయీద్, కాంట్రాక్టర్ మల్లయ్యకు ధన్యవాదాలు, హర్షం వక్త్య పరిచారు. ఈ సందర్భంగా సయీద్ మాట్లాడుతూ గత కొంత కాలంగా కార్మికుల వేతనాలు పెంచాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సక్రమంగా చెల్లించాలని అనేక మార్లు, అనేక పద్ధతుల్లో పోరాట ఫలితంగా ఈ రోజు వేతనాలు పెంచారు. రాష్ట్రం లోనే గత 6, 7 నెలలుగా ప్రభుత్వం బిల్లులు ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో అనేక హాస్పిటల్ లో వేతనాలు ఇవ్వాలని కార్మికులు, అనేక ఆందోళనలు వేరే చోట్ల జరుగుతున్నాయన్నారు. ఇవ్వలేక, ఇవ్వకపోవడంతో కార్మికుల పోరాటాలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి, ఐనా మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో ప్రతి నెల కార్మికులకు వేతనాలు అందించిన ఘనత ఎఐటీయుసిదే అన్నారు. ఇందుకు సహకరించిన కాంట్రాక్టర్ కు ధన్యవాదాలు , కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ ఒప్పందం కూడా అక్టోబర్ మాసం వరకే అని తెలిపారు. పెరిగిన వేతనాలు మార్చి నెల నుండి అక్టోబర్ నెల వరకే అని. ఆ తరువాత చర్చలతో కొత్త



వేతనాలు అమలవుతాయని ఆయన తెలిపారు. చర్చలో హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీను, నాగరాజు, సైదులు, కిషన్, శ్యామల, శాంతమ్మ, పర్వీన్,ఝాన్సి, సందీప్, జానకి రాముడు పాల్గొన్నారు

# స్ఫూర్తి డిగ్రీ ఉమెన్స్ కళాశాలలో యూత్ ఫర్ సేవ సంస్థ ఓరియంటేషన్

## చదువుతోపాటు సామాజిక బాధ్యత వహించాలి-రాపర్తి సురేష్ గౌడ్

రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)



రామంతపూర్ స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల లో యూత్ ఫర్ సేవ సంస్థ ఓరియంటేషన్ కార్యక్రమం తీసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా హైదరాబాద్ కళాశాలల సంబంధాల సమన్వయకర్త ప్రతినిధి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమమైన చదువుతోపాటు సామాజిక అనుసంధాన కార్యక్రమాలలో ఎలా పాల్గొనాలి ,ఏ విధంగా భాగస్వామ్యం కావాలి అనే విషయం పైన కాలాంశానీన్ని(సెషన్) తీసుకోవడం జరిగింది. విద్యార్థులు చదువు మాత్రమే కాకుండా ప్రవర్తన, నడవడిక, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని తెలిపారు. స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ యూత్ ఫర్ సేవా సంస్థ ఓరియంటేషన్ తీసుకోవడం విద్యార్థులను భాగ్యస్వామ్యం చేసుకోవడం సంతోషకరమని అన్నారు. విద్యార్థి దశ లోనే సామాజిక బాధ్యత కలిగి ఉండడం గొప్ప విషయం అని అన్నారు యూత్ ఫర్ సేవా సంస్థ వారితో కలిసి పనిచేయడం సంతోషకరం అన్నారుఈ కార్యక్రమంలో స్ఫూర్తి మహిళ డిగ్రీ



కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకుడు

## - ఎల్. వెంకటేష్ ముదిరాజ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి సర్కిల్ 20 కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని అనేక సమస్యలపై డిప్యూటీ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి కి వినతి పత్రం అందజేసిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎల్. వెంకటేష్ ముదిరాజ్ అనంతరం డిప్యూటీ కమిషనర్ సనుకులంగా స్పందించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



## సూరపల్లి రాజేష్- శ్రీలక్ష్మి

## దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని

### శుభాకాంక్షలు తెలియజేసిన రాజేష్ మిత్రులు

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి

హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా చింతలకుంట లోని శక్తి నగర్ కాలనీలో సూరపల్లి రాజేష్–శ్రీలక్ష్మి దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో రాజేష్ మిత్రులు పాల్గొని వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపూర్ మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, వార్తా మిర్రర్ ప్రతినిధులు ఏలే భాస్కర్, సంగిశెట్టి ధనుంజయ్, తడబోయిన శ్రీనివాసులు, పొట్ట జనార్ధన్ , దాచేపల్లి ఉమాశంకర్, గోశిక పురుషోత్తం, నిర్మల, రమాదేవి, ప్రమీల, ప్రకృతాంబ, నాగలక్ష్మి మరియు బంధుమిత్రులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.




## ప్లాట్ల క్రమబద్ధీకరణకు మార్చ్ 31 చివరి తేదీ:డిసి జగన్

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్ 03:అనుమతి లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుదారులకు ప్రభుత్వం క్రమబద్ధీకరణ రుసుములో 25 శాతం రాయితీ(తగ్గింపు) ప్రకటించిందని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ తెలిపారు.ఈ అవకాశం మార్చి31వ తేదీ లోపు క్రమబద్ధీకరణ రుసుము చెల్లించిన వారికి మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాప్రా సర్కిల్ డిప్యూటి కమిషనర్ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులకు సూచించారు.ప్రజల సందేహాలు తొలగించేందుకు కాల్ సెంటర్,హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు.కాప్రా సర్కిల్ పరిధిలోని ప్లానర్లు,ఆర్కిటెక్ట్ లతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం ప్రకటించిన రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.కాప్రా సర్కిల్ డిప్యూటీ సిటీ ప్లానర్,టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్,న్యాక్ ఇంజినీర్లు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.




## ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేర్లింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడా ,పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 22 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 3, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 12, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 4 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. చందానగర్ సర్కి కార్యాలయంలో డిసి మోహన్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

# వేసవిలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలి

## డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ ,మార్చ్3:-( వార్త మిర్రర్)

ప్రస్తుత వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందస్తు ప్రణాళిక చేసుకొని తాగు నీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం గ్రామాల్లో మున్సిపార్టీల్లో ప్రజాప్రతినిధులు లేరని అధికారులే ఇన్చార్జిలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు ప్రస్తుతం ఎండలు విపరీతంగా కాస్తున్నాయని భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని దాని వలన తాగు నీటి సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే దూరపు ప్రాంతాలకు వెళ్లి గ్రామీణ ప్రజలు తాగునీటిని తెచ్చుకుంటున్నారని మున్సిపాలిటీలో మంచినీరు కొనుక్కుని తాగుతున్నారని చెప్పారు. అన్ని గ్రామాలలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను వెంటనే శుభ్రపరచి నీటితో నింపాలన్నారు. పెండింగ్లో ఉన్న తాగునీటి పైపులై మరమ్మతులను వెంటనే చేపట్టాలన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఉదయం సాయంత్రం వేళలో మంచినీరు తాగునీరు అందే విధంగా చూడాలన్నారు మిషన్ భగీరథ నీళ్లు కూడా కలుషితంగా వస్తుందని వాటిని శుభ్రపరిచి, శుద్ధిచేసి ప్రజలకు తాగునీరుని అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాలు వార్డుల వారీగా అధికారులు బృందాలుగా ఏర్పడి తాగునీటి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పుడే ఎండలు విపరీతంగా కాస్తున్నాయని భవిష్యత్తులో ఏప్రిల్ మే నెలలో ఎండలు విపరీతంగా ఉండబోతున్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారని దానికి అనుగుణంగా మంచినీటి సమస్య రాకుండా తగిన



జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో వార్డులలో దోమల వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలన్నారు. ఏరోజుకారోజు పారిశుద్ధ్యర్ని శుభ్రపరచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రంజాన్ నెల ఉపవాసాలు కొనసాగుతుందని ఉదయం సాయంత్రం వేళలో మంచినీరు అందించడంతోపాటు విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మసీదుల వద్ద ప్రతిరోజు పారిశుద్ధాన్ని మెరుగుపరచాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్యను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మూడవత్ రవి నాయక్, వినోద్ నాయక్, ఆయూబ్, అంజాద్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థినిలు అత్యధిక మార్కుల పైనే దృష్టి సారించాలి

**కస్తూర్బా పాఠశాలలో పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిళ్లు పంపిణీ**

**విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ**

దేవరకొండ మార్చి 03 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినిలకు లయన్ నారాయణ సింగ్ ఆర్థిక సహాయంతో సోమవారం పరీక్ష ప్యాడ్లు లో పెన్నులు పెన్సిళ్లు చాకుమారులను అందించారు.ఈ సందర్భంగా దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థినిలు విద్య పరమవదిగా చదివి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. లక్ష్యసాధనలో పోటీపడి మంచి మార్కులను సాధించాలని ఆయన తెలిపారు. పోటీ ప్రపంచాన్ని జయించాలంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులే పోటీపడుతున్నారని ర్యాంకులతో పనిలేదని మార్కులతోనే జీవిత తలరాతలను మార్చవచ్చని తెలిపారు. పటిష్టమైనటువంటి పునాదులతో 10వ తరగతి పరీక్షలు జీవితానికి మలుపు తిప్పుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి 100% ఉత్తీర్ణత సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థుల కోసం లైన్స్ క్లబ్ చేస్తున్నటువంటి సేవలను




సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సావిత్రి , ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, దాత లయన్ నారాయణ సింగ్, లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, వనం శ్రీనివాస్ ,ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ . రాము చౌహన్,పాఠశాల ఉపాధ్యాయులు అరుణా, సుజాత, సునీత, మమత, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి సీజన్ లో సమస్యలు లేకుండా చూస్తాం

## రైతుల ప్రయోజనాలే మాకు ముఖ్యం

## మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి

ఎల్బీనగర్,3 మార్చి: మామిడి సీజన్ కి సంబంధించి అన్ని విభాగాల అధికారులతో కలిసి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం సోమవారం మార్కెట్ కమిటీ హాల్లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.బాటసింగారం పండ్ల మార్కెట్ లో మామిడి దిగుమతులు వస్తున్న నేపథ్యంలో కార్యాలయం ఆవరణలో మామిడి వ్యాపారస్తులు...సంబంధిత అన్ని శాఖల అధికారులు, మార్కెట్ సిబ్బంది, పాలకవర్గం తో కలిసి సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మామిడి వ్యాపారులు సీజన్ లో ఎదుర్కొంటున్న సమస్యలను సలహాలను తెలిపారు.వారు తెలియపర్చిన సమస్యలకు అధికారులతో పాటు పాలకవర్గ సభ్యులు సమాధానం చెప్పారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూదేశంలోనే అతి పెద్ద మామిడి దిగుమతులు ఎగు మతులు బాటసింగారం పండ్ల మార్కెట్ లో జరుగుతున్నాయని, ఈ సంవత్సరం ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామని రైతులకు వ్యాపారులు,అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటామని అన్నారు.కనీస వసతులు కలిపిస్తామని, రైతులకు విశ్రాంతి...వైద్య సేవలు...ట్రాఫిక్...లా అండ్ ఆర్డర్...వంటి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎప్పుడు లేని విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడతామని అన్నారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఒక కుటుంబంలా ఉండి ఎక్కడ సమస్య ఉన్న దగ్గరుండి పరిష్కరిస్తామని అన్నారు. అధిక కమీషన్లు వసూలు చేస్తే మార్కెట్ లైసెన్స్ రద్దు చేస్తామని చైర్మన్ మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ సీఐ అంజిరెడ్డి, ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు, ఫైర్ స్టేషన్ సీఐ యాదగిరి, మార్కెట్ వైస్ చైర్మన్ బాస్కర చారి, మార్కెట్



ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు బండి మధుసూదన్ రావు., రఘుపతి రెడ్డి, జైపాల్ రెడ్డి, అంజయ్య, లక్ష్మి, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, గణేశ్ నాయక్, మచ్చేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం తో పాటు మార్కెట్ కమిటీ అధికారులు, పలువురు వ్యాపారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవరకొండలో వ్యవసాయ భూమిలో అక్రమంగా మట్టి త్రవ్వకాలు

**అక్రమంగా మట్టిని త్రవ్వి రోడ్డు పోస్తున్న కాంట్రాక్టర్**

**ఆర్డిఓ రెవిన్యూ కార్యాలయంలో బాధితుడి ఫిర్యాదు**

**బాధితుడి ఫిర్యాదును లెక్క చేయని రెవెన్యూ ఇన్స్పెక్టర్**

**కాంట్రాక్టర్ తో నష్టపరిహారాన్ని ఇప్పిస్తానన్న ప్రభుత్వ రెవెన్యూ ఇన్స్పెక్టర్**

**నెల రోజులుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న బాధితుడు**







దేవరకొండ మార్చ్ 03 వార్త మిర్రర్ :

దేవరకొండ మండల కేంద్రంలో కబ్జా చేసి రైతులకు ఏటువంటి సమాచార ఇవ్వకుండా వారి పొలంలోనే మట్టి తీసి రోడ్లను పోస్తున్న కాంట్రాక్టర్ చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు. దేవరకొండ మండలంలోని పర్వతారావు చెరువు కింద దేవరకొండ పట్టణం ముత్యాలమ్మ బజార్ కు చెందిన చిలుకూరి ఓంకారం తండ్రి కొండయ్య సర్వేనెంబర్ 69/15 లో ఒక ఎకరా 38 గుంటల గల భూమి ఆయన పేరు మీద ఉన్నది. ఈ యొక్క భూమిలో దేవరకొండ పట్టణం అటవీ శాఖ కార్యాలయం నుండి చెన్నారం గ్రామానికి రోడ్డును కాంట్రాక్టర్ వేస్తున్నారు. ఈ రోడ్డు కాంట్రాక్టర్ చిలుకూరి ఓంకారం భూమిలోనుండి వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అక్రమంగా వారి వ్యవసాయ పొలంలో మట్టినితోవ్వేసి రోడ్డుపై పోసారని బాధితుడు దేవరకొండలో స్థానిక ఆర్డీవో కార్యాలయం రెవెన్యూ కార్యాలయం లో ఫిర్యాదు చేశాడు. ఆ బాధితుడు ఫిర్యాదుకి దేవరకొండ ఆర్డిఓ స్పందిస్తూ ఈ భూమిపై సమగ్ర సర్వే నిర్వహించి ఫిర్యాదుదారుడికి సమన్యాయం చేయాలని ఆర్డీవో సదరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కు ఆదేశాలు ఇచ్చినప్పటికీ దాదాపుగా నెల రోజుల నుండి బాధితులు ఇచ్చిన ఫిర్యాదును లెక్కచేయకుండా భేకాదరు చేస్తూ కాంట్రాక్టర్ తో బాదుతుడికి నష్టపరిహారం ఇప్పిస్తానని ఒకాలాత పుచ్చుకుంటున్న దేవరకొండ రెవెన్యూ ఇన్స్పెక్టర్....!!!!!బాధితుడు తమకు సమాచారం ఇవ్వకుండా వ్యవసాయ భూమిలో మట్టినితోవ్వేసి రోడ్డుకు పోశారని బాధితులు ఫిర్యాదు రెవెన్యూ అధికారికి పలుమార్లు విన్నవించుకున్న కార్యాలయంలో అందుబాటులో లేకుండా అందుబాటులో ఉన్నప్పుడు అమర్యాదగా మాట్లాడుతూ కాంట్రాక్టర్ నుండి మీకు తగిన నష్టపరిహాన్ని ఇప్పిస్తానంటూ పలుమార్లు ఆ బాధితుడికి చెప్పి నచ్చుజెప్పి వినకుంటే బెదిరించడం కూడా వెనకాడబోలేదు ఆ రెవెన్యూ ఇన్స్పెక్టర్...!!! ఇదేంటని ప్రశ్నించిన బాధితుడు కి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సమాధానం ఇస్తూ కొద్ది రోజులలో సర్వేయర్ తో సర్వే చేయించి తన భూమిలో ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూస్తానని లాలూచీ మాటలు నమ్మబలికి బాధితుడికి రోజువారీగా నచ్చదు పోతున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్.....!!!రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాటలను నమ్మిన బాధితులు చిలుకూరి ఓంకారం గత మూడు రోజుల క్రితం మళ్లీ అదే తంతుగా వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మళ్లీ మట్టిని తవ్వడంతో బాధితుడు వారి వ్యవసాయ భూమిలోనే కన్నీటి పర్యంతమయ్యారు.ప్రభుత్వ అధికారులే ప్రజలకు నమ్మకం కల్పించకపోతే తాము ఎటు వెళ్లి తమగోడును విన్నవించుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజు మండల రెవెన్యూ కార్యాలయానికి చుట్టం చూపుగా వెళ్లి రావాల్సి వస్తుందని తమకు ఎటువంటి సమన్యాయం జరగటం లేదని బాధితుడు వాపోయారు. తమకు సమన్యాయం జరగాలంటే జిల్లా కలెక్టరేట్ కు ఈ ప్రభుత్వ అధికారి అక్రమంగా వ్యవసాయ భూములో తవ్విన కాంట్రాక్టర్ పై ఫిర్యాదు చేయడానికి వెనుకాడబోనని ఆ బాధితుడు తెలిపారు. ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారులు స్పందించి బాధితులు కి సమన్యాయం జరిగేలా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.



# కిష్టంపేట శ్రీరాజరాజేశ్వర దేవాలయ సన్నిధిలో అన్నప్రసాద వితరణ

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 3

మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట శ్రీ రాజ రాజేశ్వర దేవాలయ సన్నిది లో మాల జంగమ కుల మహేశ్వరుల సేవా సంఘం ఆద్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకోని అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలను, మాల జంగమ కుల మహేశ్వరుల సేవా సంఘం సభ్యులను గ్రామ ప్రజలు, నాయకులు అభినందించారు.



# బొంబాయి మిల్లు కార్మికుల సమావేశం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 3జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మార్కండేయ పంక్షన్ హాల్ లో హెచ్.డి.ఎఫ్ సంస్ద ఆధ్వర్యంలో సోమవారం మిల్లు కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సంస్థ అధ్యక్షులు హేమంత్ గోసావి మాట్లాడుతూ బొంబాయి మిల్లుల్లో పనిచేసిన కార్మికులకు ఇండ్లు ఇప్పించేందుకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశములో ఉపాధ్యక్షులు లక్ష్మీకాంతం పాటిల్, సభ్యులు గణపతి బోస్లే, ఉత్తమ్ సిందే, రవిందర్ సిందే, దత్తురామ్ సరాథే, తెలంగాణ సభ్యులు గాజెంగి రమేష్, మిట్టపల్లి రాంచంద్రం, గాజంగి పోశెట్టి, గాజంగి రవి, సిరిపురం భూమయ్య, శ్రీధర్, మిల్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఎఐటీయుసి పోరాట ఫలితంగా పెరిగిన ఆసుపత్రి కార్మికుల వేతనాలు........ యూనియన్ కార్మికుల హర్షం

మిర్యాలగూడ, మార్చి 3:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో కాంట్రాక్ట్, ఎ కార్మిక నాయకత్వం మధ్య జరిగిన చర్చలో భాగంగా హాస్పిటల్ సానిటిగేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ వేతనాలు పెంచుటకు కాంట్రాక్టు ఒప్పుకున్నారు, ఇందుకు కృషి చేసిన (హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎండి. సయీద్, కాంట్రాక్టర్ మల్లయ్యకు ధన్యవాదాలు, హర్షం వక్త్య పరిచారు. ఈ సందర్భంగా సయీద్ మాట్లాడుతూ గత కొంత కాలంగా కార్మికుల వేతనాలు పెంచాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సక్రమంగా చెల్లించాలని అనేక మార్లు, అనేక పద్ధతుల్లో పోరాట ఫలితంగా ఈ రోజు వేతనాలు పెంచారు. రాష్ట్రం లోనే గత 6, 7 నెలలుగా ప్రభుత్వం బిల్లులు ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో అనేక హాస్పిటల్ లో వేతనాలు ఇవ్వాలని కార్మికులు, అనేక ఆందోళనలు వేరే చోట్ల జరుగుతున్నాయన్నారు. ఇవ్వలేక, ఇవ్వకపోవడంతో కార్మికుల పోరాటాలు, ఆం దోళనలు కొనసాగుతున్నాయి, ఐనా మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో ప్రతి నెల కార్మి కులకు వేతనాలు అందించిన ఘనత ఎఐటీయుసిదే అన్నారు. ఇందుకు సహకరించిన కాంట్రాక్టర్ కు ధన్యవాదాలు , కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ ఒప్పందం కూడా అక్టోబర్ మాసం వరకే అని తెలిపారు. పెరిగిన వేతనాలు మార్చి నెల నుండి అక్టోబర్ నెల వరకే అని. ఆ తరువాత చర్చలతో కొత్త వేతనాలు అమలవుతాయని ఆయన తెలిపారు. చర్చలో హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీను, నాగరాజు, సైదులు, కిషన్, శ్యామల, శాంతమ్మ, పర్వీన్,ఝాన్సి, సందీప్, జానకి రాముడు పాల్గొన్నారు



# రైతన్నలకు అండగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి ఆమనగల్ మార్చ్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఆమనగల్ మండలం జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన 25 మంది రైతులు గత కొన్ని రోజులుగా వారి వ్యవసాయ పొలాలకు సంబంధించి సరైన ట్రాన్స్ఫార్మర్ లేక ఉన్న ట్రాన్స్ఫార్మర్ కి సాంకేతిక సమస్య తలెత్తి దాని మరమత్తుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వేసిన పంటకు నీరు లేక ఎండుతున్న సమయంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని కలిసితమ ఇబ్బందులు చెప్పుకున్న రైతులకు నేనున్నాను అంటూ వెంటనే స్పందించి,ట్రాన్స్ఫార్మర్ సాంకేతిక సమస్యలు తలెత్తకుండారూ”46,000( నలభైఆరు వేలతో)మరమ్మతులు చేయించి రైతుల కష్టాలను తీర్చి, ఎండుతున్న పంటలకు నీరందే ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి గ్రామ రైతులు ఎప్పటికీ రుణపడి ఉంటామని,సమయానికి ఆపద్బాంధవుడిగా ఆర్థిక సహాయం చేసి,సమస్యను సత్వరమే పరిష్కరించిన సుంకిరెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద ఉన్న ఎప్పుడు అందుబాటులో ఉంటానని,తాను ఒక సాధారణ రైతు కుటుంబంలో నుండి వచ్చానని రైతుల కష్టాలు తెలిసిన వాడినని,ఎక్కడ అన్నదాతకు ఆపద అన్న తనకు సాధ్యమైనంత మేరకు వారికి అండగా ఉండటానికి ప్రయత్నిస్తానని,ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలోస్థానిక రైతులు,నాయకులు యండి ఖాదర్,దుడ్డు కృష్ణ,చెన్నయ్య,కొండల్, చంద్రయ్య, అల్లాజీ , జంగయ్య,అంజయ్య, ఈదన్న,పర్వతాలు, అంజయ్య,మల్లేష్,రమేష్, సాటు జంగయ్య, వెంకటయ్య,కావలి రమేష్,కావలి శ్రీనయ్య, కావలి రమేశ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## వాటర్ ప్లాంట్ నిర్మాణం కొరకు యాభై వేల ఆర్థిక సాయం

వార్త మిర్రర్ మోత్కూర్ మార్చ్ 3

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధి కొండాపురంలో లివాటర్ ప్లాంట్ నిర్మాణం కొరకు యాభై వేల ఆర్థిక సాయం అందించిన ప్రముఖ వ్యాపారవేత్త ఆగమాటి రామ్ రెడ్డి లి ఇటీవల మున్సిపాలిటీ పరిధి కొండాపురం 9వ వార్డ్ ఏరియాలో మంచినీటి సమస్య ఉందని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలియజేయగా వెంటనే స్పందించి ఈరోజు యాభై వేలు/- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పైళ్ల నర్సిరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త బిట్ల బాబు, టౌన్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, నీల వెంకటేష్, బీసు శ్రీనివాస్, బీసు రవి,మన్నే వెంకటేష్(శాంతి ) బీసు ప్రశాంత్,మన్నే సత్యనారాయణ, బండారు నవీన్ తదితరులు పాల్గొన్నారు..



## జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తున్న జడల యశిల్ ఫౌండేషన్ సేవలు

## జె వై జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

భూదాన్ పోచంపల్లి, మార్చి 03(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్ ):

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం మామిళ్ళ గూడెం( పెద్దరావుపల్లి) చెందిన ముచ్చపోతుల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా వాసి,జెవైజి ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు జడల యషీల్ గౌడ్ వారి సహకారం తో యషీల్ అన్న యువసేన చుక్క వంశీకృష్ణ మాజి వార్డ్ సభ్యులు చేతులు మీదుగా మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారి పిల్లల చదువుల కొరకు భవిష్యత్తులో తన వంతు సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.వారితోపాటు మృతుడి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు యశిల్ అన్న యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 03(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):

యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన సూరపల్లి రాజేష్ - శ్రీలక్ష్మి దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం చింతలకుంట చెక్ పోస్ట్, వనస్థలిపురంలో వారి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి గ్రంథాలయ రూపురేఖలు మారుస్తా: చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

శంకర్‌పల్లి ,మార్చ్ :03: ( వార్త మిర్రర్)

గ్రంథాలయ రూపురేఖలు మారుస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. సోమవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని లైబ్రరీని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. లైబ్రరీలోని పుస్తకాలను వారు తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తామని భవన నిర్మాణం డెవలప్మెంట్ కొరకు పరిశీలించామని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, నాయకులు గోపాల్, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, శేఖర్ ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంస్థ టీడబ్ల్యూజె ఎఫ్

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్ 03:రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య అన్నారు.రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించేందుకు ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని అన్నారు.సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోనిలో ఆ జిల్లా కమిటీ చేపట్టిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు టి.వి.రాజు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,బండి విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శులు బొక్క దయాసాగర్ వల్లాల జగన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం మరింత బలోపేతం కావాలని సూచించారు.జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని,హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని,ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని,జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు.జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు,పెన్షన్ స్కీం,హెల్త్



కార్డులు,దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు,జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాపితంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, జర్నలిస్టులంతా సభ్యులుగా చేరాలని ఆయన పిలుపునిచ్చారు.ఉమ్మడి జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం చేసిన ద్రోహం దేశంలో మరే ప్రభుత్వం చేయలేదని అన్నారు.జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, రాబోయే రోజుల్లో సమస్యలపై ఫెడరేషన్ పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కొలుపుల వివేకానంద, జిల్లా కార్యదర్శిపి,గోపాల్,నాయకులు ఐలయ్య,రాజేందర్, వెంకటేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## వియన్ రెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా:ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్ 03:కుషాయిగూడలోని వియన్ రెడ్డి నగర్ కాలనీ నూతన కార్యవర్గానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సమక్షంలో తిరుపతయ్య గుప్త ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.ఎమ్మెల్యే బండారి లక్మారెడ్డి మాట్లాడుతూ కాలనీ లో ఏ అవసరం వచ్చిన కార్యవర్గం ఎప్పుడు అందుబాటులో ఉండాలని తానెప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు.నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ రోడ్లు,రీడింగ్ రూమ్,నాలలపై సిమెంట్ బిల్లలు,యూడిజి పనులు చేశామని కాలనీలో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభు గౌడ్,గోపన్న,నాగిల్లా బాల్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. బియన్ రెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సి.హెచ్.వెంకట్ రామ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా బి.కనకరాజ్ గౌడ్,కోశాధికారిగా డి.రామచంద్రయ్య,గౌరవ అధ్యక్షుడిగా సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా వాసుదేవరెడ్డి,వీరన్న, రంగారెడ్డి,సంయుక్త కార్యదర్శిగా హన్మంత్ రెడ్డి,బాల్ రాజ్, బుచ్చిరెడ్డి,రవీందర్ గౌడ్,కార్యనిర్వాహ కార్యదర్శులుగా నాగేష్,రాజేందర్ రెడ్డి,బాలరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సలహాదారులుగా తిరుపతయ్య గుప్త,సూర్య భగవాన్,లక్మనచారి,లక్ష్మణ్ సింగ్ ,వర ప్రసాద్ కార్యవర్గ సభ్యులుగా జయదేవ్,శ్యామ్ రావు,తిమ్మయ్య,ప్రసాద్ రెడ్డి,ప్రకాష్,పరిశు రాంలు ఎన్నికయ్యారు.



## ప్రధాన రోడ్లపై ఉన్న బండ్ల చిరు వ్యాపారులకు ఐదు చోట్ల అవకాశం కల్పిస్తాం

మిర్యాలగూడ మార్చి 3:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన రోడ్ల వెంట ఉన్న చిరు వ్యాపారుల బండ్లను తొలగిస్తామని అధికారులు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో రోడ్డుపై నుండి స్వచ్ఛందంగా వెనుకకు జరిగి డ్రైనేజీలపై తమ బండ్లను సోమవారం పెట్టారు. స్థానిక సబ్ కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో ఈ మేరకు సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, తహసీల్దార్ ఎన్. హరిబాబు, ఆర్ అండ్ బి, జాతీయ రహదారి అధికారులు ఈ మేరకు శనివారం నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యామ్నాయంగా 5 చోట్ల చిరు వ్యాపారులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. అదేవిధంగా ఫుట్ పాత్ వ్యాపారుల వివరాలు సేకరణ పనులు మున్సిపల్ సిబ్బంది నేటి నుంచే చేపట్టారు. తొలగింపు కార్యక్రమం తప్పదని భావించిన చిరు వ్యాపారులు రోడ్డుపై నిర్మించిన డ్రైనేజీపైకి బండ్లు పెట్టారు.



## కేసిఎం కన్వెన్షన్ హాల్ ను ప్రారంభించిన చేవెళ్ల ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

శంకర్‌పల్లి: మార్చి: 03 :(వార్త మిర్రర్) శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధి సంగారెడ్డి రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కేసిఎం కన్వెన్షన్ హాల్ ను సోమవారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వెన్షన్ హాల్ యజమాని కాశెట్టి నీరజ మోహన్ లను వారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, మున్సిపల్ వివిధ పార్టీల నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



## గ్రామీణ కళల పరిరక్షణ సేవాసమితి అధ్యక్షులుగా గ్యార కృష్ణ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 03

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గ్రామీణ కళల పరిరక్షణ సేవాసమితి ఆధ్వర్యంలో కార్యవర్గ గా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నూతన అధ్యక్షులుగా గ్యార కృష్ణ ఉపాధ్యక్షులుగా పాశం రామరాజు ప్రధాన కార్యదర్శిగా బడుగు బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పూర్తి కార్యవర్గ సభ్యులను 6తేదీన సాహితి శ్రీయుత పెద్దల సమావేశంలో ప్రమాణస్వీకారం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామీణ కళల వ్యవస్థాపకులు ముప్పిడి సైదులు గౌడ్,మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, దొడ్డి రాములు, ఎరుకలి మల్లేష్ గౌడ్, బొడిగే ప్రభాకర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు..

## లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 03

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం వంశీ లబ్బర్ కంపెనీ సమీపంలో చికూరు అనిల్ కుమార్ తండ్రి రాములు వయస్సు38, కులం గౌడ్,లారీ ఓనర్ కమ్ డ్రైవర్ గా పని చేయడం జరిగింది.అతని విలేజ్ బోయగుబ్బ మండలం చిట్యాల చెందిన అతను తన యొక్క లారీ ( లారీ నెంబర్ టీఎస్ 05యుఏ 4469) భద్రాచలం నుండి పేపర్లోడు నింపుకొని చిట్యాల వచ్చి, హైదరాబాద్ వెళ్తుండగా మార్గమధ్యలో లింగోజిగూడ వద్ద వంశీ రబ్బర్ కంపెనీ సమీపంలో రాత్రి 11:30 గంటలకి ఎన్ హెచ్ 65 ఆగి ఉన్న లారీ ని (లారీ నెంబర్ టీఎస్ 07యూఈ3888) వెనకవైపు నుండి డీ కొట్టడం జరిగింది.ఈ ప్రమాదంలో డ్రైవర్ కి ఎడమ కాలు రక్త గాయం అయింది. వెంటనే అతనిని గాంధీ హాస్పిటల్ సికింద్రాబాద్ తరలించారు




## మిరియం అనాధ విద్యార్థులకు రగులు దుప్పట్లు అందజేసిన లయన్స్ క్లబ్

మిర్యాలగూడ ,మార్చి 3:-( వార్త మిర్రర్) లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో మిరియం పిల్లల ఆశ్రమంలోని విద్యార్థులకు దుప్పట్లు, రగ్గుల సోమవారం పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు కార్యదర్శులు ఎనిగండ్ల లింగయ్య, బిఎం.నాయుడు మాట్లాడుతూ పేద విద్యార్థులకు అన్ని విధాల ఆదుకునే ఆపద్బాంధవుడిగా పేరొందిన విద్యావేత్త, రాష్ట్రపతి అవార్డు గ్రహీత అయిన కీ.శే. ముడుంబై రామానుజాచార్యులు 75వ జయంతి సందర్భంగా ముడుంబయ్ మంగతాయారు మిరియం పిల్లల ఆశ్రమంలో విద్యార్థులకు బెడ్ షీట్లను రగ్గులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మొక్కపాటి వెంకటేశ్వరరావు డాక్టర్ రాజు పాశం రవీందర్ రెడ్డి నీలా మోహన్ రావు గుండా రామారావు అనంతరెడ్డి మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## తగ్గిన బంగారం ధరలు.. హైదరాబాద్‌లో ఎంతో తెలుసా..?

బంగారం ధరల్లో ప్రతి రోజు హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటున్నాయి. ఒక రోజు పెరిగితే మరో పెరుగుతుంది. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి మహిళలు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. తాజాగా మార్చి 4 మంగళవారం దేశీయంగా బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. ప్రతి రోజు బంగారం ధరల్లో మార్పులు చోటు చేసుకుంటాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంటుంది. తాజాగా మార్చి 4న దేశీయంగా బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,390ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,610 వద్ద ఉంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు..లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఆయా ప్రాంతాలను బట్టి బంగారం ధరల్లో తేడా ఉండవచ్చని గుర్తించుకోండి.